# కథ పేరేమిటి?

ఐదవ అంతస్తది. ఎదురుగా వున్న బెలిస్తా కాలేజి. దాని చుట్టూ పూలచెట్లు అందమైన పుష్పాలతో అప్పుడే విరబూసిన పుష్పాల వాసనలు గుమ్ము, గుమ్మంటున్నాయి కాలేజి ముందు రోడ్డు. రోడ్డును అనుకొని వున్న అయిదు అంతస్తుల 'విద్యుత్ సౌధ' ఆఫీసు రోడ్డుమీద వొచ్చే పోయే జనం. స్కూటర్లు వొస్తున్నాయి, పోతున్నాయి, కొందరు నడిచిపోతున్నారు వాళ్ళు రిక్షా తొక్కుకుపోతున్న వాళ్ళు కొందరు అలసట చెందగా దిగి లాక్కుపోతున్న వాళ్ళు. పాత సైకిళ్ళు, కొత్త సైకిళ్ళు, బిళ్ళగాళ్ళు, కార్లు లారీలు బస్సులు, టాక్సీలు. అపాయంత్రపు నాలుగు గంటల తర్వాత-నేనలాగా చూస్తున్నాను. చూస్తున్నకొద్దీ ఆకలిమరిచి ఆనందంగా అక్కడే చూస్తుండాలనిపిస్తోంది.

మబ్బులు కమ్ముకుంటున్నాయి పట్టపగలే వెన్నెల కాసినట్లు చల్లదనం చల్లదనానికి తగినట్లు చల్లనిగాలి. ఆ... మూగ చల్లదనంలో... ఎంతో హాయి

ఎప్పుడూ లేనంతగ హాయి... చిటపట చినుకులు. ఆ చినుకులకు తోడుగా చల్లదనపుగాలి వీస్తుంటే; అబ్బ; వళ్ళు పులకరించిపోతోంది. నిజంగా మానవలోకానికి మించింది మరేది లేదనట్లుంది నాకప్పట్లో.

గంట అయిదు కావచ్చింది ఆఫీసు నుండి జనం యిసుకవేసిన రాలనట్లు వస్తున్నారు రోడ్డుమీదకు పోతున్న వాళ్ళు మరికొందరు. కార్లల్లో పోతున్న వాళ్ళు, సైకిళ్ళమీద పోతున్న వాళ్ళు.

కాలేజి అటు ప్రక్క రైలుపట్టాలు రైలుపట్టాల ప్రక్క హుస్సేన్ సాగర్, హుస్సేన్ సాగర్ లోని నీటి అలలు. అలలను అందంగా తీర్చే గాలి, గాలిలో తేలివస్తున్న పుష్పాల వాసన. ఏదో మాటలతో చెప్పలేనంతగా మనసులో కోరికలు కలుగుతున్నాయి. ఆ సమయంలో..... ఇంకా మానవలోకానికి మించినది మరేది లేదనట్లు ఎవరో నాకు వార్త అందించినట్లయింది.

ప్రజలు గుంపులు గుంపులుగా వస్తున్నారు రోడ్డు ప్రక్క ముందుగా అమంగళ వాయిద్యాల ధ్వనులు. గుంపుమధ్య పువ్వులతో కప్పిన శవం. శవముందున యిద్దరు. వెనుక యిద్దరు. నిముషనిముషానికి శవం వెనుకనుండి పేలాలు చల్లుతున్నారు.

పైసలు కొరకు శవంముందు నడుస్తున్న పేదపిల్లలు. కొందరు, బట్టను పరచుకొంటున్నారు, పేలాలనుండి వచ్చే పైసలకోసం క్రిందపడి లేచి పైసలు చూస్తున్నారు మరికొందరు. మనిషికంటే పైసాముఖ్యం అన్నట్లుంది, "నేను వెళ్ళిపోతున్నాను, మీరు నా వెంటవస్తారు సుమా—?" అన్నట్లుంది శవం.

"మేము ఏదో ఒకనాటికి రాకుండ పోతామాని" అంటుంది నా మనసు, శవం వెనుక ఏడుస్తున్న ఆడవారు మగవారు మనిషి బ్రతుకు నీటిబుడగలాంటిది అన్నట్లుంది వారి ఏడ్పులలోని, వేదనరాగం.

రిస్టువాచ్ వైపు చూచుకున్నాను. గంట ఆరు కావస్తుంది వెర్రికోరికలు చీకటిలా వ్యాపిస్తున్నాయి. భరించలేక నడుస్తున్నాను. పై అంతస్తు చూస్తు ముందుకు ఏమీలేదనే ఉద్దేశంతో, పై అంతస్తు కదలి నడచినట్లు అనిపించింది. నవ్వుకున్నాను కదలలేదని నేను. కదులుతుందనిపించేది పై అంతస్తు.

క్రిందికి నడచి వచ్చేశాను. రోడ్డుమీద అడుగు వేస్తున్నాను, రోడ్డుమీద తారు లేచిపోయి పలకరాళ్ళు కనపడే మిట్టపల్లములు చూచి, నవ్వుకున్నాను. ఏ మూల చూసినా స్వార్థం అవినీతి, అక్రమం, అపాత్రత అత్యాచారాలు విశృంఖలత్వంతో విహారం చేస్తున్నవేమో, యిలా పుడక మరెలా వుంటుంది రోడ్డు అంటుంది నా అంతరాత్మ.

"మన మీద ఆశయాలు, ఆదర్శాలు, ఆశలు పెంచుకున్న అనుభవజ్ఞులైన అమ్మా! నాన్నల మాట ప్రకారం నడుచుకోవాలంటూ" అని తిరిగి చెప్పుతుంది ఆత్మ.

"పిచ్చిదానా! నీకేమి తెలుసే? దరిద్రమనేది మానవుడి హృదయంలో అగ్నిని రగిల్చి ఎవరిపైకి అయినా యుద్ధం చేయించేందుకు వస్తుందే—?" అని నేనే అనుకున్నాను.

వేగంగా నడుస్తున్నాను. చటుక్కున ఆగిపోయాను గాంధీ తాత బొమ్మను చూసి, "తాతా! చెప్పు తాతా! నాకు జీవితం మీద రోత పుట్టింది. కానీ, యీ మునుగడ లేని మానవలోకంలో బ్రతకలేను, నీవు ఆ రోజు దేవాలయం, మూల కూర్చొని నేను చేసిన తప్పుకు చనిపోతాను అని విషపు గింజలు చేతిలో పెట్టుకొని అడిగావా లేదా? అవును, దేవునిదగ్గర పశ్చాత్తాపంపడి. తిరిగి యిటికొచ్చే శావుని ఈ కల్మషమైన ఆత్మతో బ్రతకకూడదనుకున్నాను. నా కలుషితానికి మరణమే ఫలితం.

[తరువాయి 16వ పుట]

# మొలుగు చక్రపాణి భాగవతార్

[9వ పుట నుండి]

పతకమును పొందిరి. హైదరాబాదు నందు ముషిరాబాదు శివాలయమువద్ద తే 22-5-1972 న మహాభారత కథా గానముచేసి దేవాలయఛైర్మన్, ట్రస్టు బోర్డు మెంబర్స్ వారిచేత ఘన 'శ్రీ వేంకటసుబ్బన్న' (రీడర్ ఆఫ్ తెలుగు ఉస్మానియా యూనివర్శిటి) గారిచే స్వర్ణకంకణమునందిరి. అంతియే గాక జగద్గురు శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి చరిత్రను మల్కాజిగిరి యందు శ్రీ ఎస్. మధుసూదనరెడ్డి, (ఎమ్ ఎల్ సి)గారి అధ్యక్షతన కథనము చేసి ప్రశంసాపత్రమును పొందిరి.

ఇట్లువీరు అటు గృహస్థాశ్రమ ధర్మములు నిర్వహించుచు ఇటు ముక్తిదాయకమునైన హరికథా గానముచేయుచు యిహపరములుసాధించుచు ఖ్యాతి వహించిరి.

వీరు రామాయణ, భారతములనే గాక శివచరిత్రము కృష్ణగారడి, హనుమత్సందేశము మున్నగునవి గానము చేసి శ్రోతలను భక్త్యానందముల నోలలాడించును

అంతపొడుగూ. పొట్టికానీ రూపముతో నిండైన విగ్రహము ఒకచేత చిఱుతలు పట్టి, రెండవ చేతితో తాళము వేయుచు వీర, బీభత్స, శృంగార, కరుణ హాస్యరసములనుపోషించుచు స్టేజిపై కథాగానము చేయునప్పుడు శ్రోతలందరు తన్మయులగుదురు, వీరికథాకథన శైలి నాతిరమ్యముగానుండి మృదుమధురముగ జలద గంభీర స్వరముతో జాలువారు చుండును,

వీరు రాష్ట్రమున యన్ని ప్రదేశములలోను, దేవస్థానములలో సమ్మేళనముల యందు కథాగానము చేసిరి. నేటి ప్రజల యందు కొంతయైన దైవభక్తి నిలచుటకు వీరుచేయుచున్న కృషి యెంతయేని ప్రశంసనీయము

ఈ విధముగా బ్రహ్మశ్రీ మొలుగు చక్రపాణి భాగవతార్ గారు దక్షిణాదిన ప్రసిద్ధిగన్న హరికథకులలో నొకరై ఆకాశవాణి కార్యక్రమములోను హరికథాగానములలోను. యిటీవలేజరిగిన స్వాతంత్ర రజతోత్సవములందును పాల్గొని విలువురిపెద్దలమన్ననలనందినారు

వీరు ప్రస్తుతము ఆ. ప్ర. ఎండోమెంట్స్ డిపార్ట్మెంటు హైదరాబాద్ యందు పని చేయుచు గౌరవ పురస్సరముగా వచ్చుఆహ్వానములుమన్నించుచు హరికథాగానము చేయుచున్నారు. వీరి గృహముగోషామహల్ ఇం. నెం 14-3-64 హైద్రాబాద్. ఆ. ప్ర నందు గలదు.

★

# కథ పేరేమిటి?

[8వ పుట నుండి]

చెప్పు తాతా! నీవు యిప్పుడు దేవుడై పోయావు...అందుకే! నీవు చెప్పితే యింటికెళ్ళి బ్రతుకుతాను లేకపోతే యిక్కడేపడిచనిపోతాను" అంటు ప్రశ్నల వర్షం కురిపించింది నా ఆత్మ.

లేదు తాతా! నీవు యిక్కడ నుండి ఎప్పుడో వెళ్ళిపోయావు? "నాబిడ్డేనన్ను చంపాడని మనసు రాయిచేసుకొని వెళ్ళిపోయావు? దూరంగా!

"నీవే వెళ్ళిపోయి నపుడు నేనుకూడ, యీగంగమ్మతల్లిలోకలసిపోతాను..." కంట నిండనీరు కమ్మినది ముందుకు రెండడుగులు వేశాను.

"వద్దు! నాయనా! వద్దు! నేనుఎక్కడికి పోలేదు? మీ చుట్టేతిరుగుతున్నాను మీరు ఎలాబ్రతుకుతారని అప్పుడప్పుడు వచ్చుకుంటుంటాను నీవు యింటికెళ్ళి పచ్చగా బ్రతుకు!" అని గాంధీతాత నుండిమాటలు స్పష్టంగా వినబడ్డవి. తాతమాటలు నాచెవినపడగానే 'ఆత్మసంతృప్తి' పడింది నామనసు కుదటపడింది "బ్రతుకుతాను. నీవుచెప్పినట్లు తప్పకుండ బ్రతుకుతాను. సంఘములో జరిగే అన్యాయాలను ఎదుర్కొంటూ ధైర్యంగా బ్రతుకుతాను..." స్పష్టంగా అంటున్న అంతరాత్మను చేతోపట్టుకుని యింటికి దారి తీశాను


## జ్యోతిష విజ్ఞాన పత్రిక

మూడు మాసములకు ఒక పత్రిక వెలువడును ఇందు జ్యోతిష విషయములు ముఖ్యమైనవి. సుప్రసిద్ధ జ్యోతిష పండితులచే విపులముగా అందరకు తెలియునట్లు జాతక విమర్శలతోను సాముద్రిక, ధర్మ విషయక వ్యాసములతోను ప్రకటింపబడును. సాధారణ సాలు చందా రు 3-00

సంపాదకుడు.

శ్రీ మధుర కృష్ణమూర్తిశాస్త్రి
గుండువారివీధి రాజమండ్రి అని వ్రాసినచో బడయగలరు.

అందమైన అచ్చుపనులకు ఆర్డర్లు ఇచ్చినయెడల సకాలములో ప్రింట్ చేసి ఇవ్వబడును

## ఉదయా ప్రింటర్స్

ఫోన్: 43173
సుల్తాన్ బజార్, హైద్రాబాదు